నోరు తెరిచి పలికే వివృతాలు.. మూసి చదివే సంవృతాలు

- తెలుగు అనే పదాన్ని తెనుగు/ తెనుంగు అని పిలిచేవారు.
- తెలుగుకు సమాన అర్థాన్నిచ్చే పదం ఆంధ్ర, ఆంధ్రము.
- ఆంధ్ర అనే పదం మొట్టమొదటగా రుగ్వేదంలో కనిపించింది
- తెలుగు అంటే అర్థం దక్షిణ దిక్కు.
- ఆంధ్ర అనేది జాతి నామం.
- తెలుగు అనే పదం మొట్టమొదటగా నన్నయ ఉపయోగించాడు.
- సంస్కృతాన్ని దేవ భాష / వేద భాషగా పేర్కొంటారు.
- వేదాలు -4, ఉపవేదాలు -4, వేదాంగాలు -6
- భారతదేశంలో పురాతనమైన భాష సంస్కృతం.
- 'జనని సంస్కృతంబు యెల్ల భాషలకును దేశభాషలందు తెలుగు లెస్స' అని శ్రీనాథుడు క్రీడాభిరామంలో పేర్కొన్నాడు.
- దేశభాషలందు తెలుగు లెస్స - శ్రీకృష్ణదేవ రాయలు (16వ శతాబ్దం ప్రబంధ యుగం క్రీ.శ. 1509-1529)
- ప్రకృతి సిద్ధమైన భాష ప్రాకృత భాష, అక్షరాలు -40
- సంస్కృత భాషకు అక్షరాలు -50
- అచ్చతెలుగు/ ఆచ్ఛిక భాషకు అక్షరాలు- 36 (ఆ-14, హ-22) అచ్చతెలుగు 14 అచ్చులనే మహేశ్వర సూత్రాలు అంటారు.
- శంకరుడి ఢమరుకం నాద ధ్వనులే మహేశ్వర సూత్రాలు
- తెలుగు/ ఆంధ్రభాషకు అక్షరాలు -56.
- చిన్నయసూరి బాలవ్యాకరణం ప్రకారం ఆంధ్ర భాషకు అక్షరాలు-36
- సంస్కృతం నుంచి తెలుగులోనికి వచ్చిన అక్షరాలు -19
  ఖ, ఛ, ఠ, ధ, ఫ
  ఘ, ఝ, ఢ, థ, భ
  జ, ఞ, శ, ష, ః
  ఋ, ౠ,
- అచ్చ తెలుగు 36+ సంస్కృతం 19+ఱ - 56.
- అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః
  క ఖ గ ఘ జ
  చ ఛ జ ఝ ఞ
  ట ఠ డ ఢ ణ
  త థ ద ధ న
  ప ఫ బ భ మ
  య ర ల వ శ ష స హ ళ క్ష ఱ
- సంస్కృతంలో ఉండి ప్రాకృతంలో లేని 10 అక్షరాలు
  ఋ, ౠ, ఐ, ఔ, జ, ఞ, శ, ష
  అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఏ, ఓ, ం, ః,
  క, ఖ, గ, ఘ
  చ, ఛ, జ, ఝ
  క, ఖ, గ, ఘ
  చ, ఛ, జ, ఝ
  ట, ఠ, డ, ఢ, ణ
  త, థ, ద, ధ, న
  ప, ఫ బ, భ, మ
  య, ర, ల, వ, స, హ, ళ

ధ్వని ఉత్పత్తి స్థానాలు

అ, ఆ, క, ఖ, గ, ఘ, ఞ, హ - కంఠ్యాలు -8
ఇ, ఈ, చ, ఛ, జ, ఝ, ఞ, య, శ - తాళవ్యాలు -9
ఋ, ౠ, ట, ఠ, డ, ఢ, ణ, ర, ళ, ష, ఱ - మూర్ధన్యాలు -11
త, థ, ద, ధ, న, ల, స, ... - దంత్యాలు -11
ఉ, ఊ, ప, ఫ, బ, భ, మ - ఓష్ఠ్యాలు - 7
వ, ఫ - దంతోష్ఠ్యాలు -1
ఎ, ఏ, ఐ - కంఠతాలవ్యాలు - 3
ఒ, ఓ, ఔ - కంఠోష్ఠ్యాలు
ఐ, ఔ - సంయుక్త అచ్చులు (2)

- వివృతాలు - అ, ఆ
  (నోరు పూర్తిగా తెరచి పలికే అక్షరాలు)
- సంవృతాలు - ఉ, ఊ (నోరు మూసి/ దవడలు దగ్గర చేసి పలికే అక్షరాలు)
- అర్ధ సంవృత/ వివృత / ఈషత్ సంవృతాలు - ఇ, ఈ, ఋ, ౠ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ, ...
- 1) సంస్కృత అక్షరాల్లో లేని కంఠతాలవ్యం ఏది? - ఎ
- 2) ప్రాకృతంలో లేని తాళవ్యము -ఞ, శ
- 3) సంస్కృత, ప్రాకృత, ఆచ్ఛిక భాషల్లో లేని మూర్ధన్యం -ఱ
- 4) సంస్కృతం నుంచి తెలుగులోకి వచ్చి చేరిన తాలవ్యం ఏది? ఛ, ఝ, ఞ, శ
- 5) సంస్కృతం నుంచి తెలుగులో వచ్చి చేరిన మూర్ధన్యాలు
  క వర్గం - క ఖ గ ఘ జ - క
  చ వర్గం - చ ఛ జ ఝ ఞ -తా
  ట వర్గం - ట ఠ డ ఢ ణ - మూ
  త వర్గం - త థ ద ధ న - ద
  ప వర్గం - ప ఫ బ భ మ -
- య, ర, ల, వ, శ, ళ, ఱ -అంతస్థములు
- శ, ష, స, హ - ఊష్మాలు
- క, చ, ట, త, ప - పరుషాలు
- గ, జ, డ, ద, బ - సరళాలు
- జ, ఞ, ణ, న, మ - అనునాసికాలు
- క, గ - అల్పప్రాణులు
- గ, ఘ - నాదాలు
- ప, ఫ - శ్వాసాలు
- ఫ, భ - వర్గయుక్కులు/ మహాప్రాణులు
- శ్వాసాలు, మహాప్రాణులు కలిపి - స్పర్శాలు
- పరుషాలు, సరళాలు తప్ప మిగిలినవి - స్థిరములు
- స్పర్శాలు / వర్గాక్షరాలు క నుంచి మ వరకు గల అక్షరాలు
- **పరుషాలు:** వర్గ ప్రథమ అక్షరాలు (కఠినంగా పలికేవి)
  క, చ, ట, త, ప
- **సరళాలు:** వర్గ తృతీయ అక్షరాలు (సులభంగా పలికేవి)
- **అనునాసికాలు:** వర్గ పంచాక్షరాలు
- **శ్వాసాలు:** వర్గ ప్రథమ, ద్వితీయ అక్షరాలు
- **నాదాలు:** వర్గ తృతీయ , చతుర్థ అక్షరాలు
- **అల్ప ప్రాణులు:** వర్గ ప్రథమ, వర్గ తృతీయ అక్షరాలు.
- **మహాప్రాణులు:** వర్గ ద్వితీయ, చతుర్థ అక్షరాలు
- **స్థిరములు:** పరుష సరళములు తప్ప మిగిలిన అక్షరములు
- **ఊష్మాలు:** ఊది పలికే అక్షరాలు (శ ష స హ)
- **అంతస్థములు:** స్పర్శాలకు, ఊష్మాలకు మధ్య ఉన్న అక్షరాలు
- ప్రాణం శ్వాసాత్మకం, మూర్ధన్యం - ఠ
- అల్పప్రాణం, నాదాత్మకం అయిన కంఠ్యం ఏది? గ
- సంస్కృతం నుంచి తెలుగులోకి వచ్చి చేరిన మూర్ధన్యాలు, ఊష్మం -ష
- మహాప్రాణం వ్వాసాత్మకం దంత్యాక్షరం -ధ

వర్ణం

- అర్థభేదక శక్తి కలిగిన కనిష్ఠ ధ్వని రూపాన్ని వర్ణం అంటారు.
  ఉదా: చేను/ మేను
  చే ఎన్ ఈ / మే ఏన్ ఉ - వర్ణం
- తెలుగు భాషలో 56 అక్షరాలున్నాయి. ఇవి అచ్చులు, హల్లులు, ఉభయాక్షరాలని 3 విధాలు.
  అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ...
  ఐ, ఒ, ఓ, ఔ - 16 అచ్చులు
  క ఖ గ ఘ జ చ, ఛ, జ, ఝ, ఞ, ట, ఠ, డ, ఢ, ణ, త, థ, ద, ధ, న (37) హల్లులు
  ప, ఫ, బ, భ, మ, య, ర, ఱ, ల, ళ, వ, శ, ష, స, హ 0 (సున్నా), c (అరసున్నా), ః (విసర్గ) = (3) ఉభయాక్షరాలు,

అచ్చులు -విభాగం :
- 1) ఒక మాత్ర కాలంలో ఉచ్చరించే అక్షరాలు - అ, ఇ, ఉ, ఋ, ఎ, ఒ- హ్రస్వాలు
- 2) రెండు మాత్రల కాలంలో ఉచ్చరించే అక్షరాలు ఆ, ఈ, ఊ, ౠ, ఏ, ఐ ఓ, ఔ - దీర్ఘాలు

హల్లుల విభాగం:
- క నుంచి మ వరకు గల అక్షరాలను 5 వర్గాలుగా విభజించవచ్చు.
  క వర్గం, చ వర్గం, ట వర్గం, త వర్గం, ప వర్గం.
- కఠినంగా పలికే అక్షరాలు క చ ట త ప - పరుషాలు
- తేలికగా పలికే అక్షరాలు - గ, జ, డ, ద, బ - సరళాలు
- వర్గంలో ఉండే ఒత్తు అక్షరాలు - ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ - వర్గయుక్కులు
- ముక్కుసాయంతో పలికే అక్షరాలు : జ ఞ ణ న మ - అనునాసికాలు
- అంగిలి సాయంతో పలికే అక్షరాలు : య, ర, ఱ, ల, ళ, వ - అంతస్థాయి
- గాలిని బయటకి ఊదుతూ పలికే అక్షరాలు శ, ష, స, హ - ఊష్మాలు
- పరుష, సరళాలు కాకుండా మిగిలిన హల్లులు - స్థిరాలు

వర్ణోత్పత్తి స్థానాలు

- క నుంచి మ వరకు గల హల్లులు - స్పర్శాలు
- కంఠం నుంచి పుట్టే అక్షరాలు
  అ, ఆ, క, ఖ, గ, ఘ, జ, హ - కంఠ్యాలు (9)
- తాలువు (దవడ) భాగంలో పుట్టే అక్షరాలు
  ఇ ,ఈ, చ, ఛ, జ, ఝ, ఞ, య, శ - తాలవ్యాలు (9)
- నాలుకతో గట్టిగా అంగిలిని తాకుతూ పలికే అక్షరాలు - ఋ, ౠ, ట, ఠ, డ, ఢ, ణ, ర, ష - మూర్ధన్యాలు (9)
- దంతాల సాయంతో పలికే అక్షరాలు
  చ, ఝ, త, థ, ద, ధ, న, ల, స - దంత్యాలు (11)
- పెదవి సాయంతో పలికే అక్షరాలు
  ఉ, ఊ, ప, ఫ, బ, భ, మ - ఓష్ఠ్యాలు (7)
  ఎ, ఏ, ఐ - కంఠతాలవ్యాలు
  ఒ, ఓ, ఔ - కంఠోష్ఠ్యాలు
  వ- దంతోష్ఠ్యం

ఛందస్సు :
- దీన్నే పద్య విద్య అని పిలుస్తారు. లేదా ఆచ్ఛాదనం అని అంటారు.
- ఇది వేదాంగాల్లో ఒకటి.
- వేదాంగాలు - జ్యోతిష్యం, శిక్ష, కల్పం, నిరుక్తం, ఛందస్సు, వ్యాకరణం
- ఛందోదర్పణం రచించినది- అనంతామాత్యుడు
- ఛందో నియమాలతో కూడిన పద్యాలనే ఛందస్సు అంటారు.
- ప్రక్రియల్లో అతి పురాతనమైనది పద్య ప్రక్రియ

యతి:
- పద్యపాదంలో తొలి అక్షరం
- ప్రాస పద్యపాదంలో రెండో అక్షరం

యతిస్థానం:
- యతితో మైత్రి ఏర్పరచడం (అచ్చుతోనైనా, హల్లుతోనైనా ఏర్పరచవచ్చు)

నోట్: యతి స్థానం, ప్రాసయతి

ప్రాసయతి :
- ప్రాసతో మైత్రి ఏర్పరచడం (ప్రాసాక్షరం హల్లుతోనే చూడాలి)

ప్రాసనియమం :
- అన్ని పాదాల్లోని రెండో అక్షరం ఒకే హల్లుని కలిగి ఉండటం

మాత్రాకాలం : రెప్పపాటు కాలం

లఘువు : ఏకమాత్ర కాలంలో పలికే అక్షరం
ఉదా: హ్రస్వాక్షరాలు (అ ఇ ఉ ఋ ఎ ఒ)

గురువు :
- ద్వి మాత్రా కాలంలో పలికే అక్షరాలు గురువులు
  ఉదా: దీర్ఘాక్షరాలు (ఆ ఈ ఊ ౠ ఏ ఓ)
- ప్లుతము : త్రి మాత్రాకాలంలో పలికే అక్షరాలు
  ఉదా: ఐ, ఔ
- వ్యంజనం: అర్ధ మాత్రాకాలంలో పలికే అక్షరం
  ఉదా: క్ , గ్, చ్, ట్,
  నోట్: పొల్లు అక్షరాలకు గణ విభజన చేసినపుడు దాని ముందున్న అక్షరంతో కలిపి తీసుకోవాలి.

గురువు అయ్యే సందర్భం :
- దీర్ఘాక్షరాలు, ప్లుతములు గురువులు
- 'ం' తో కూడిన అక్షరాలు గురువులు
  ఉదా: కం, చం, క్ష్యం
- 'ః' తో కూడిన అక్షరాలు గురువులు
  ఉదా: అః, నః, రః
- పొల్లుతో కూడిన అక్షరాలు గురువులు
  ఉదా: నిన్, చ్చెన్, రాట్, ల్లేన్
- ద్విత్వ, సంయుక్త అక్షరాలకు ముందున్న లఘువు గురువు అవుతుంది.
  ఉదా: పిట్ట, రక్ష, రాక్షసి, రక్షాబంధన్
  U1 U1 UII UUUU

గణేష్
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్

నదులకూ జీవించే హక్కు

- ఉత్తరాఖండ్ హైకోర్టు 2017లో గంగా, యమునా నదులకు ప్రాణమున్న జీవుల హోదా కల్పించింది. దీనితో రాజ్యాంగంలో ప్రకరణ 21 ప్రకారం మనిషికున్న జీవించే హక్కు వ్యక్తిగత స్వేచ్ఛలు ఈ నదులకు వర్తిస్తాయి. అంతేగాక నమామి గంగా డైరెక్టర్ ఉత్తరాఖండ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆ రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌లను ఈ నదులకు సంకక్షకులుగా నియమించింది. అంటే ఎవరైనా ఆ నదులను కలుషితం చేస్తే అది ఒక మనిషిపై దాడి చేసిన దానితో సమానం. చట్టబద్ధ హక్కును ఇప్పటి వరకు విగ్రహాలకే కట్టబెడుతున్నారు. ఇప్పుడు నదులకు దాన్ని అనువర్తిస్తారు.
- ఈ తీర్పును ఆధారంగా చేసుకొని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నర్మదా నదికి అదే హోదా కల్పిస్తూ 2017లో అసెంబ్లీలో తీర్మానం చేసింది.
- ప్రపంచంలో మొదటిసారి నూజిలాండ్ పార్లమెంట్ వాంగనూయ్ నదికి ప్రాణమున్న జీవి హోదా (లీగల్‌పర్సన్) కల్పిస్తూ చట్టం చేసింది.

విద్య, ఉద్యోగ సమాచారం

ఐఐటీలో...

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ-బాంబే)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 23
- **పోస్టులు:** సీనియర్ టెక్నికల్ ఆఫీసర్, అడ్మినిస్ట్రేటివ్ సూపరింటెండెంట్, టెక్నికల్ సూపరింటెండెంట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 7
- **వెబ్‌సైట్:** https://www.iitb.ac.in

టీసీఐఎల్‌లో..

టెలీకమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (టీసీఐఎల్)లో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టులు:** జనరల్ మేనేజర్, ఏజీఎం, మేనేజర్, డిప్యూటీ మేనేజర్
- అర్హతలు, ఖాళీలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జూన్ 3
- **వెబ్‌సైట్:** https://www.tcil.net.in

హడ్కోలో...

హౌజింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హడ్కో)లో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 13
- **పోస్టులు:** అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్
- **విభాగాలు:** అడ్మినిస్ట్రేషన్, ప్రాజెక్ట్స్, కంపెనీ సెక్రటరీ, ఎకనామిక్స్, ఫైనాన్స్
- దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** www.hudco.org.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: జనరల్ ఎస్సీ, భారత దేశ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

'ఇండియన్ నేవీ డే'ను ఎప్పటి నుంచి నిర్వహిస్తున్నారు?

1. ఇటీవల 2023 గ్రీన్ టెక్ ఎన్విరాన్‌మెంట్ అవార్డును పొందిన సంస్థ ఏది?
   1) NTPC 2) ONGC
   3) GAIL 4) IOC
2. 2023 ఫ్రెంచ్ Knight of the order of arts and letters అవార్డు విజేత ఎవరు?
   1) అర్షియా సత్తార్ 2) పి.వినోద్
   3) ఎస్.శ్రీరామ్ 4) ఆర్‌కే సింగ్
3. భారత ప్రధాని ఏ ఎయిమ్స్‌లో 10,000 జన్ ఔషధి కేంద్రాలను ప్రారంభించారు?
   1) Deoghar
   2) Mumbai
   3) Delhi 4) Patna
4. 2023 వరల్డ్ ఎయిడ్స్ డే నినాదం ఏమిటి?
   1) Let Communities lead
   2) Let Communities head
   3) Close the care gap
   4) Prevention of Aids
5. భారతదేశంలో 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడిని పెట్టిన కంపెనీ ఏది?
   1) గూగుల్ 2) ఆపిల్
   3) ఫోక్స్‌కాన్ 4) టెస్లా
6. 2023 జూలై-సెప్టెంబర్‌లో భారత వృద్ధి రేటు ఎంత?
   1) 7.4 శాతం 2) 7.6 శాతం
   3) 7.8 శాతం 4) 8.0 శాతం
7. ఇటీవల ఇండియన్ నేవీ మూడు యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఇషేర్ షిప్స్‌ని ఏ షిప్‌యార్డులో ప్రవేశపెట్టింది?
   1) కొచ్చిన్ 2) ముంబయి
   3) విశాఖపట్నం 4) కోల్‌కతా
8. 61వ వ్యవస్థాపక దినోత్సవాన్ని డిసెంబర్ 1న ఏ రాష్ట్రం నిర్వహించింది?
   1) నాగాలాండ్ 2) త్రిపుర
   3) మిజోరం 4) అసోం

9. ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్ డేని ఏ సంవత్సరం నుంచి నిర్వహిస్తున్నారు ?
   1) 1970 2) 1980
   3) 1988 4) 1990
10. ఇటీవల వార్తల్లో నిలిచిన రిచర్డ్ బ్రాన్సన్ ఏ సంస్థ వ్యవస్థాపకుడు?
    1) వర్గ్ ఇన్ అట్లాంటిక్
    2) టెస్లా
    3) ఆపిల్ 4) గూగుల్
11. 2023 COP 28 సదస్సుకు అధ్యక్షత వహించింది ఎవరు?
    1) సుల్తాన్ అహ్మద్-అల్-జబర్
    2) సుల్తాన్ షేక్ అహ్మద్
    3) మహ్మద్ బిన్ ఖలీఫా
    4) హసన్ రౌహానీ
12. దేశంలో స్టార్టప్ కంపెనీలు అత్యధికంగా కలిగిన రాష్ట్రం ఏది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) మధ్యప్రదేశ్ 4) మహారాష్ట్ర
13. ప్రస్తుత లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఎవరు?
    1) ఉత్పల్ కుమార్ సింగ్
    2) సమీర్ వి.కామత్
    3) విష్ణువర్ధన్ 4) అజయ్ సింగ్

సమాధానాలు			
1. 1	2. 1	3.1	4.1
5. 3	6. 2	7.1	8.1
9. 3	10.1	11.1	12.1
13.1			

1. జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?
   1) డిసెంబర్ 1 2) డిసెంబర్ 2
   3) డిసెంబర్ 3 4) డిసెంబర్ 4
2. వరల్డ్ కంప్యూటర్ లిటరసీ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
   1) డిసెంబర్ 2 2) డిసెంబర్ 1
   3) డిసెంబర్ 3 4) డిసెంబర్ 4
3. దేశంలో భూగర్భ జలాలు ఎంత శాతం పెరిగాయి?
   1) 2.61 శాతం 2) 2.62 శాతం
   3) 2.63 శాతం 4) 2.64 శాతం
4. పీఎం జల్ జీవన్ మిషన్‌ను ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
   1) 2017 2) 2018
   3) 2019 4) 2020
5. వియన్నాలో ఎన్నో ఇంటర్‌పోల్ జనరల్ అసెంబ్లీ జరిగింది?
   1) 90 2) 91 3) 92 4) 93
6. 2023 నవంబర్ నెల మొత్తం జీఎస్టీ వసూళ్లు ఎంత?
   1) రూ.1.67 లక్షల కోట్లు
   2) రూ.1.68 లక్షల కోట్లు
   3) రూ.1.69 లక్షల కోట్లు
   4) రూ.1.66 లక్షల కోట్లు
7. ఫాదర్ ఆఫ్ ఇండియన్ జీఎస్టీగా ఎవరిని పిలుస్తారు?
   1) మోదీ 2) అరుణ్ జైట్లీ
   3) వాజ్‌పేయి 4) అమిత్ షా
8. 2023 COP 28 అధ్యక్షుడిగా ఎన్నికైన సుల్తాన్ అల్ జుబేర్ ఏ దేశస్థుడు?
   1) యూఏఈ 2) యూకే
   3) అమెరికా 4) మలేషియా
9. ప్రపంచంలో ఏ దేశం COP 33వ సదస్సును (2028) నిర్వహించడానికి ప్రయత్నిస్తుంది?
   1) ఇండియా 2) అమెరికా
   3) జపాన్ 4) యూకే
10. 2023 ఐదో గ్లోబల్ ఆయుర్వేద ఫెస్టివల్‌ను (తిరువనంతపురం) ఎవరు ప్రారంభించారు?
    1) రాష్ట్రపతి 2) ప్రధాని
    3) సీజేఐ 4) ఉపరాష్ట్రపతి
11. ఇటీవల ఎన్నో బీఎస్ఎఫ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు?
    1) 58 2) 59 3) 57 4) 60
12. 'Welcome to Paradise' అనే పుస్తకాన్ని ఎవరు రాశారు?
    1) ట్వింకిల్ ఖన్నా
    2) జె.లహరి
    3) అరుంధతి రాయ్ 4) లక్ష్మీ కుమారి
13. ఇటీవల వార్తల్లో నిలిచిన వైట్ లంగ్ సిండ్రోమ్ ఏ దేశాలను ప్రభావితం చేస్తుంది?
    1) చైనా 2) డెన్మార్క్
    3) అమెరికా, నెదర్లాండ్స్ 4) పైవన్నీ

సమాధానాలు			
1. 2	2. 1	3. 2	4. 3
5. 2	6. 2	7. 3	8. 1
9. 1	10. 4	11. 2	12. 1
13. 4			

1. World Soil డే ను ఎప్పుడు నిర్వహిస్తారు?
   1) డిసెంబర్ 3 2) డిసెంబర్ 4
   3) డిసెంబర్ 5 4) డిసెంబర్ 6
2. 2022-23 బెస్ట్ యూత్ అథ్లెట్‌గా ఎవరు నిలిచారు?
   1) శీతల్ దేవి 2) ప్రియాంక
   3) సాక్షి మాలిక్ 4) మేరీకోమ్

3. 2023 Outstanding contribution to brand India గా ఏ సంస్థ నిలిచింది?
   1) ISRO 2) DRDO
   3) BARC 4) HAL
4. 2023 35వ జిమ్మి జార్జ్ ఫౌండేషన్ అవార్డు విజేతగా నిలిచినవారు?
   1) శ్రీశంకర్ 2) ఎంఎస్ ధోని
   3) పీవీ సింధు 4) మేరీకోమ్
5. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ప్రస్తుత చైర్మన్?
   1) సమిత్ ఘోష్ 2) సీఎస్ ఘోష్
   3) ఏకే పాండే 4) టీఎస్ కుమార్
6. అంతర్జాతీయ వాలంటీర్ దినోత్సవ నినాదం 'The power of collective action, if everyone did' అయితే దీన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
   1) డిసెంబర్ 3 2) డిసెంబర్ 4
   3) డిసెంబర్ 5 4) డిసెంబర్ 6
7. ఇటీవల ఏ భారతీయ కంపెనీ రూ.ఆరు లక్షల కోట్ల మార్కెట్‌ను సాధించింది?
   1) Bharti Airtel 2) TCS
   3) Wipro 4) RIL
8. 'One Province, One Policy' ని ఏ దేశం ఆమోదించింది?
   1) ఇండియా 2) చైనా
   3) అమెరికా 4) యూకే
9. దేశంలో నిరుద్యోగ శాతం అధికంగా కలిగిన రాష్ట్రం ఏది?
   1) హిమాచల్ ప్రదేశ్ 2) ఉత్తరప్రదేశ్
   3) మధ్యప్రదేశ్ 4) కేరళ
10. 'INS Sandhayak'ను ఏ సంస్థ తయారు చేసింది?
    1) GRSE 2) DRDO
    3) HAL 4) BARC
11. 'జల్ జీవన్ హరియాలీ అభియాన్' ఏ రాష్ట్రానికి చెందిన పథకం?
    1) బీహార్ 2) కేరళ
    3) ఒడిశా 4) అసోం

సమాధానాలు			
1. 2	2. 1	3. 1	4. 1
5. 1	6. 3	7. 1	8. 2
9. 1	10. 1	11. 1	

1. భారత పర్యటనకు వచ్చిన కెన్యా దేశ అధ్యక్షుడు ఎవరు?
   1) ఇమాన్యుయెల్ మాక్రన్
   2) వ్లాదిమిర్ పుతిన్
   3) విలియం ఎస్ రూటో
   4) మార్క్ మజీహెస్
2. వ్యవసాయ, నీటి సాంకేతిక ఆవిష్కరణల కోసం డీప్‌టెక్ స్టార్టప్ యాక్సిలరేషన్ డ్రైవ్‌ను ఏ ఐఐటీ ప్రారంభించింది?
   1) ముంబయి 2) ఢిల్లీ
   3) రోపర్ 4) చెన్నై
3. NCRB క్రైమ్ ఇన్ ఇండియా 2022 నివేదికలో శబ్ద కాలుష్య చట్టాల కింద ఏ రాష్ట్రంలో అత్యధికంగా కేసులు నమోదు చేశారు?
   1) ఉత్తరప్రదేశ్ 2) రాజస్థాన్
   3) మహారాష్ట్ర 4) కేరళ
4. NCRB తాజా నివేదిక ప్రకారం 2022లో అత్యధికంగా మహిళలపై నేరాలు నమోదైన రాష్ట్రం ఏది?
   1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
   3) రాజస్థాన్ 4) గోవా
5. ఎక్స్‌రే పొలారిమీటర్ ఉపగ్రహాన్ని ఆవిష్కరించిన సంస్థ?
   1) DRDO 2) ISRO
   3) HAL 4) BARC
6. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆవిష్కరించిన లీడ్ ఐటీ 2.0 లక్ష్యం ఏమిటి?
   1) Health sector development
   2) Low carbon technology development
   3) Education development
   4) Industrial development
7. ప్రపంచంలోనే మొదటి పోర్టబుల్ హాస్పిటల్‌ను ఎక్కడ ప్రారంభించారు?
   1) బెంగళూరు 2) గురుగ్రామ్
   3) చెన్నై 4) న్యూఢిల్లీ
8. ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం 'అయోతీ దాస్ పండిదర్' విగ్రహాన్ని ఏర్పాటు చేసింది?
   1) ఒడిశా 2) తమిళనాడు
   3) కేరళ 4) ఉత్తరప్రదేశ్
9. మహాసాగర్ అనేది ఏ భారత రక్షణ దళం చొరవ?
   1) ఎయిర్‌ఫోర్స్ 2) ఆర్మీ
   3) నేవీ 4) ఐసీజీ
10. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (ICFRE) డైరెక్టర్ జనరల్‌గా నియమితులైన మొదటి మహిళా అధికారి ఎవరు?

   1) రూపామాల 2) కంచన్ దేవి
   3) వైశాలి 4) అంజన కుమారి
11. ఇటీవల రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఎంత మంది సభ్యులతో వైస్ చైర్మన్ ప్యానెల్‌ను పునర్నిర్మించారు?
    1) 5 2) 6 3) 7 4) 8
12. ఇండియన్ నేవీ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) డిసెంబర్ 1 2) డిసెంబర్ 2
    3) డిసెంబర్ 3 4) డిసెంబర్ 4
13. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నూతన సీఈవోగా ఎవరు ఎన్నికయ్యారు?
    1) అభిషిక్త్ కిశోర్ 2) అరవింద్ పాండే
    3) కేవీ సుబ్బారావు 4) ఇంద్రకుమారి
14. 'ఇండియన్ నేవీ డే' ను ఎప్పటి నుంచి నిర్వహిస్తున్నారు?
    1) 1970 2) 1971
    3) 1972 4) 1973

సమాధానాలు			
1. 4	2. 3	3. 2	4. 2
5. 2	6. 2	7. 2	8. 2
9. 3	10. 2	11. 4	12. 4
13. 1	14. 2		

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639